స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ- 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 • సంచిక 51 | హైదరాబాద్ 22-2-63 శుక్రవారం | 4 పేజీలు 7 నయాపైసలు

అమ్మకమునకు సిద్ధముగా నున్నవి! త్వరపడుడు!!
ప్రభుత్వంవారిచే సూచింపబడిన నూతన సిలబసు ననుసరించిన
స్టాండర్డ్ ఇంగ్లీషు రీడరు
(త్రివర్ణ ముఖ చిత్రములో)
మూడవ తరగతి ... ... 75 న. పై.
గమనిక: మాతో స్వయముగా వచ్చి సంప్రదించిన వారికి ప్రత్యేకమగు కమీషను యివ్వబడును.
వలయువారు: చందా నారాయణ శ్రేష్ఠి
సికింద్రాబాదు, హైదరాబాదు, వరంగల్.

1962-63లో రాష్ట్రంలో విద్యా ప్రగతి

హైదరాబాద్, ఫిబ్రవరి 21

1962-63లో 6 నుండి 17 సంవత్సరాల పిల్లలు 2.23 లక్షల మంది ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలలలో చేర్చుకోబడినారు. ఈ సంవత్సరములో 867 మిడిల్ స్కూళ్లు, 216 హైస్కూళ్ళు తెరవబడినవి, పది హైస్కూళ్ళు హయ్యర్ సెకండరీ స్కూళ్ళుగా మార్చబడినవి. ప్రొద్దుటూరు, గుంటూరు, వెల్లూరు, సంగ్యాల, నిజామాబాదు, వరంగల్ లలో పాలిటెక్నిక్ భవనాల నిర్మాణానికి మరియు సికింద్రాబాదులో ఒక అనుబంధ సాంకేతిక పాఠశాల భవనానికిగాను రు. 16.18 లక్షలు ఖర్చు చేయబడినవి. అనంతపూర్ ఇంజనీరింగు కళాశాలలో సీట్లసంఖ్య 80కి పెంచబడింది.

మనవిమానబలాన్ని పెంచేందుకే ప్రస్తుత సంప్రదింపులు

విదేశీ విమాన స్థావరాల ఏర్పాటులేక విమానాల ఉంచడమనే ప్రశ్నే లేదు

మిత్రదేశాల విమాన నిపుణుల బృందంతో జరుపుతున్న సంప్రదింపులపై ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

మన దేశంలో విదేశీ విమాన స్థావరాలను ఏర్పరచడం లేక విదేశవిమానబలాలను ఉంచడమనే ప్రశ్నే లేదని మనకు మిత్రరాజ్యాలయినవిగూడా అట్టిప్రతిపాదనలచేయడం జరుగలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో స్పష్టం చేశారు.

భారత విమాన దళాన్ని విస్తృతపరచే విషయమై యునైటెడ్ స్టేట్సు మరియు కామన్‌వెల్తు వైమానికనిపుణుల బృందాలతో జరుగుతున్న సంప్రదింపుల గూర్చి ఒక ప్రకటన చేస్తూ ప్రధాని నెహ్రూ మనదేశం మనదళాలచే మాత్రమే రక్షింపబడుతుందని తెలిపారు. అదే మన విమానదళవిస్తరణకు మిత్రదేశాలు ఇచ్చే సహాయాన్ని స్వీకరిస్తామని మనవిమానబలాన్ని అభివృద్ధి చేసుకోవలసిన అవసరములకలదని వివరించారువీరు.

విదేశీ విమాన స్థావరాల ఏర్పాటు, విదేశవిమానాలను మనదేశంలో ఉంచడము లాంటి ప్రతిపాదనలు పత్రికలలో ప్రచారమవుతున్న వార్తలను ఊహాగానాలను ప్రస్తావిస్తూ యు-ఎస్-మరియు కామన్ వెల్తు విమాననిపుణుల బృందం వైజాగ్‌పట్నం దృష్ట్యా మన దేశపు విమానదళాన్ని విస్తృతపరచడానికయి మన అవసరాల మదింపు చేస్తున్నారని ప్రస్తుతము మన దేశంలోగల విమానాశ్రయాలు విమాన స్థావరాల విస్తృత పరచడం గ్రౌండ్ కంట్రోలు మరియు కమ్యూనికేషన్స్ విభాగాన్ని అభివృద్ధి పరచడము గూర్చి ఆలోచనలు జరుగుతున్నాయని ప్రధాని నెహ్రూ తెలిపారు.

"ప్రస్తుతం మన విమాన దళం సమర్థము పనిచేయడానికి అవసర చర్యలు తీసుకొనబడుతాయి- ఆకస్మాత్తుగా ఏదైనా అవసర పరిస్థితి ఏర్పడినమిత్ర రాజ్యాల సహాయాన్ని అభ్యర్థిస్తము" అని ప్రధాని మాటిం చారు-

హెచ్- సి- మాథుర్ (కాం) ఇచ్చిన కాల్ అటెన్షన్ నోటీసును పురస్కరించుకొని ప్రధాని నెహ్రూ పై ప్రకటనను చేశారు- ఆ ప్రకటనలో ఇంకా ఇలా కలదు- గతఅక్టోబర్‌లో మనదేశంపై చైనా దురాక్రమణను జరిపినది మొదలుకొని భారత ప్రభుత్వం మన రక్షణ వ్యవస్థను పటిష్టము చేయడానికి వివిధ మిత్రరాజ్యాలతోసంప్రదించుతున్నది. కొన్ని దేశాలు ముఖ్యముగా యునైటెడ్‌స్టేట్స్ బ్రిటనులు మనకు అడుగుతున్నాయిగూడా. మనసైనికవ్యవస్థకు పునర్నిర్మాణముచేసి పటిష్టం చేసుకోవడముతోపాటు గత సంవత్సరంలోపలి చైనియుల నేపాలో ముందుకు చొచ్చుకొని వచ్చినప్పుడు ఏర్పడినట్టి అత్యవసర పరిస్థితి ఏర్పడక్రోత్త విమాన దళాన్నిగూడా ఉపయోగించుకొనేందుకు మన విమాన బలశక్తిగూడా పెంపొందించుటకు ప్రయత్నము జరుగుతున్నది చైనా ముప్పును ఎదుర్కొనడానికిదీర్ఘ కాలిక ప్రాతిపదికపై గూడా విమాన బలాన్ని పెంపొందించుటలో మిత్ర) వరకు ప్రభుత్వము తరపున రక్షణ మంత్రిత్వశాఖకు హామీయిచ్చినట్లైంది. పాలకొల్లు సుగర్ కోపరేటివ్ సంస్థ కొరకు పాలకొల్లు వ్యవసాయ పారిశ్రామిక సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకొనే రూ. 15 లక్షల రూపాయలకు యిదే విధంగా హామీ యివ్వడానికి నిశ్చయించింది-

రోడ్డు నిర్మాణానికి, లోకల్ ఫండ్ డిస్పెన్సరీలు పశు వైద్యశాలలకొరకు వెచ్చించుటకై పుత్తూరు తాలూకాకు 3న్నర లక్షలు స్పెషల్ గ్రాంటును మంత్రి మండలి మంజూరు చేసింది.

అంతర్జాతీయ యేతెన్సీ సంస్థలుగా పేర్కొనబడేయు-ఎస్-ఐ-సి ఇ-ఎఫ్-ప్రపంచ ఆరోగ్యసంస్థ లాంటి వాటి నుంచి ఉచితముగా పంపిణీ చేయుటకై పొందిన పాలపొడి లాంటి వస్తువులను అక్రమంగా దగ్గర వుంచుకొన్న వారిని శిక్షించుటకై ఒక చట్టాన్ని రూపొందించాలన్న నిర్ణయం నేడు జరిగిన మంత్రి మండలి సమావేశంలో తీసుకోబడినది-



ఆంధ్రప్రదేశ్ మోటార్ రవాణా అపరేటర్ల 13 వ మహాసభకు యీనెల 16 వ తేదీన అనంతపురములో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ప్రారంభోత్సవము చేశారు.

"రైవందిన పరిజ్ఞానము మరియు అంతర్జాతీయ సామరస్యము" పై పుస్తక ప్రదర్శనకు భారత దేశములోని ఫౌండేషన్ ప్రతినిధి ఆర్థర్ అటెన్‌బర్గు ఈనెల 19న ప్రారంభోత్సవము చేశారు. ఈకార్యక్రమానికి రాష్ట్రవిద్యా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహించారు.

బంగారం ధర తగ్గింపునకు మరికొన్ని చర్యలు

ఆర్థిక మంత్రి దేశాయి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్ర 21

బంగారంధరను ఇంకా తగ్గించేందుకు తీసుకోవలసిన చర్యల గూర్చి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేడు లోకసభలో ఆర్థిక మంత్రి మురార్జీదేశాయి తెలిపారు.

ఆవ్వంత్ మెహతా వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రభుత్వం ఎట్టి చర్యల తీసుకోగలదో ముందే చెప్పడించడానికి వీలులేదన్నారు. బంగారు కంట్రోలు నిబంధనల అమలు పరచిన తర్వాత మన దేశంలోకి బంగారము దొంగ రవాణా పూర్తిగా తగ్గిపోయిందని తొలుత ఒక ప్రశ్నకు ఆర్థిక శాఖ ఉపమంత్రి బి. ఆర్. భగత్ సమాధానమిచ్చారు.

బంగారు కంట్రోలు ఉత్తర్వువల్ల హాంకాంగ్, సింగపూర్‌లలో భారత రూపాయి మారకం రేటుపై ఏమైనా ప్రభావం పడిందా? అని రాజుబాహన్ దెట్టియార్ ప్రశ్నించారు.

శ్రీ దేశాయి:- అవును ఎప్పుడో రేటు పెరిగింది.

మన దేశంలో ప్రయివేటువ్యక్తులు దాచిన బంగారం నిల్వల సమాచారం ప్రభుత్వానికి తెలియదని ఆర్థికశాఖ ఉపమంత్రి తెలిపారు.

ప్రభుత్వ చర్యకు కాంగ్రెసు కార్యవర్గం ఆమోదం

కొలంబో ప్రతిపాదనల విషయములో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

కాంగ్రెసు కార్యవర్గ సమావేశం నిన్న ఇక్కడ ప్రధాని శ్రీ నెహ్రూ నివాసములో జరిగింది. చైనా భారత పరిహద్దు వివాద పరిస్థితుల దృష్ట్యా భారత ప్రభుత్వము కొలంబో ప్రతిపాదనలపట్ల తెలిపిన అంగీకారమును కాంగ్రెసు వర్కింగు కమిటీ ఆమోదించింది.

కేంద్రప్రభుత్వ చర్యను ఆమోదించుటకు ముందు చైనాభారతపరిహద్దు పరిస్థితిపై సభ్యులు చర్చించటము జరిగింది. ప్రధాని శ్రీ నెహ్రూ కొలంబో ప్రతిపాదనలను గురించి సభ్యులకు వివరించారు. విదేశాంగ వ్యవహారాల శాఖ డిప్యూటీమంత్రి శ్రీ దిన్ సింగ్ చైనాభారత పరిహద్దు వివాద పరిస్థితిపై తయారుచేసిన నోట్ ప్రతులు కార్యవర్గసభ్యులకు అందచేయబడినవి.

భారతదేశానికి సైనిక సహాయం

అమెరికా చేయటంలేదని గాల్‌బెత్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

భారతదేశానికి అమెరికా యెలాంటి సైనిక సహాయము చేయటములేదు- ఈ సందర్భములో అమెరికాను సహాయముచేయవలసిందని యీదేశము కోరలేదని భారతదేశములోని అమెరికా రాయబారి శ్రీ జాన్ కెన్నెత్ గాల్‌బెత్ నిన్న ఇక్కడ తెల్పారు.

ఇండియాలో ఆస్ట్రేలియా హైకమీషనరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

సర్ జేమ్స్ ప్లిమా ఎ. సి. టి. ఇ. భారతదేశంలో ఆస్ట్రేలియా హైకమీషనరుగా నియమితులయ్యారు.

గమనిక

మహాశివరాత్రి సందర్భముగా నేడు మా కార్యాలయానికి సెలవు. శాసన రేపటి పత్రిక వెలువడదని పాఠకులు గ్రహింపప్రార్థన.

ఇట్లు
గో. ప. మే.

అడవులు, వైద్య, ఇంజనీరింగ్ విద్యా శాఖలు

కేంద్ర సర్వీసులుగా రూపొందింప మంత్రి మండలి నిర్ణయం

హైదరాబాదు, ఫిబ్ర 21

నేడు ఉదయము జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో అడవులు, వైద్యము, ఇంజనీరింగ్, విద్యా శాఖలకు సంబంధించిన సర్వీసులను అఖిలిండియా సర్వీసులుగా రూపొందించాన్న నిర్ణయం తీసుకోబడింది. ఇవాళ జరిగిన మంత్రి మండలి సమావేశానికి రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సర్వీసులకు ఉద్యోగులను యేర్పాటు చేసే విషయంలో యీ రాష్ట్రానికి చెందిన వారికి పరిపోయేలోటా యివ్వబడుతుంది.

ఐ. ఏ. ఎస్. ఐ. పి. ఎస్.ల పదవీ విరమణ వయస్సు 55నుంచి 58కి పెంచుటకు మంత్రివర్గం ఆమోదాన్ని తెలిపింది. 55 యేండ్ల వయస్సు నిండిన వారిని 30 ఏండ్ల సర్వీసు పూర్తి అయిన వారిని కారణాలు తెలుపకుండానే పదవి నుంచి విరమించ వలసిందని యేసమయంలో నైనా వారిని తొలగించుకును రాష్ట్ర ప్రభుత్వానికి వుంచుటకు మంత్రి వర్గం నిశ్చయించింది.

ఆ విధముగా జరిగే పదవీ విరమణల విషయములో కేంద్ర ప్రభుత్వపు అనుమతి తీసుకొని అధికారులకు 3 నెలల నోటీసు యివ్వబడుతుంది.

రాష్ట్రంలోని కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు చెల్లించ వలసిన ఫిక్సెడ్ డిపాజిట్లకు ప్రభుత్వం తరపున హామీ యివ్వడానికి మంత్రివర్గం నిశ్చయించింది.

ఆయా శాఖలలో వ్యవసాయ పనులకొరకు విజయవాడలోనిఆంధ్రా స్టేట్ కోపరేటివ్ బ్యాంక్ రిజర్వు బ్యాంక్ నుంచి అప్పుతీసుకొనుటకై రూ. 60 లక్షల (స్పెషల్ క్రెడిట్ పరిమితి) వరకు ప్రభుత్వము తరపున రిజర్వు బ్యాంకుకు హామీయివ్వడానికి మంత్రివర్గం నిశ్చయించింది. పాలకొల్లు సుగర్ కోపరేటివ్ సంస్థ కొరకు పాలకొల్లు వ్యవసాయ పారిశ్రామిక సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకొనే రూ. 15 లక్షల రూపాయలకు యిదే విధంగా హామీ యివ్వడానికి నిశ్చయించింది-

రోడ్డు నిర్మాణానికి, లోకల్ ఫండ్ డిస్పెన్సరీలు పశు వైద్యశాలలకొరకు వెచ్చించుటకై పుత్తూరు తాలూకాకు 3న్నర లక్షలు స్పెషల్ గ్రాంటును మంత్రి మండలి మంజూరు చేసింది.

అంతర్జాతీయ యేతెన్సీ సంస్థలుగా పేర్కొనబడేయు-ఎస్-ఐ-సి ఇ-ఎఫ్-ప్రపంచ ఆరోగ్యసంస్థ లాంటి వాటి నుంచి ఉచితముగా పంపిణీ చేయుటకై పొందిన పాలపొడి లాంటి వస్తువులను అక్రమంగా దగ్గర వుంచుకొన్న వారిని శిక్షించుటకై ఒక చట్టాన్ని రూపొందించాలన్న నిర్ణయం నేడు జరిగిన మంత్రి మండలి సమావేశంలో తీసుకోబడినది-

శాసన మండలి ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి

శ్రీ ఎన్.వి. జగన్నాథం పేరుకు హైకమాండ్ ఆమోదం

హైదరాబాదు, ఫిబ్రవరి 21

శ్రీ నుల్లిపూడి వళ్ళంరాజు స్మృతి వల్ల శాసనమండలిలో యేర్పడ్డ ఖాళీని భర్తీ చేయుటకయి జరుగనున్న ఉప యెన్నికలో పోటీ చేయుటకు (అభ్యర్థిగా) మాజీ యం-ఎల్-సి- శ్రీ ఎన్-వి-జగన్నాథం(హరిజన్)ను కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఎంపిక చేసిందని రాష్ట్ర కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నేడు విలేకరులకు తెలియచేశారు-

ఈ సందర్భంలో రాష్ట్ర కాంగ్రెసు యెన్నికల సంఘము శ్రీ తోట రామస్వామిని కాంగ్రెసుఅభ్యర్థిగా పేర్కొన్నదని అయితే కాంగ్రెసు అధిష్ఠానవర్గం శ్రీ ఎన్-వి-జగన్నాథరావు పేరును సూచించటము జరిగిందన్నారాయన- (కౌన్సిల్ ఉపయెన్నికకు నామినేషన్లు వాపసుచేసే ఆఖరి గడువు రేపే) శ్రీ రెండి కూర్మన్నన్న మృతివల్ల శాసనమండలిలో యేర్పడ్డ ఖాళీ భర్తీ చేయుటకయి జరిగిన ఉపయెన్నికపోటీకి అభ్యర్థిగా శ్రీ తోటరామస్వామి పేరును కాంగ్రెసు అధిష్ఠాన వర్గం సూచించిందని శ్రీ బ్రహ్మయ్య చెప్పారు.

కేంద్ర ప్రాంతాలకు శాసనసభలు మంత్రిమండళ్ళు

లోకసభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

పూర్వ ఫ్రెంచి మరియు పోర్చుగీసు వలసలతో సహా ఐదు కేంద్ర పరిపాలిత ప్రాంతాలలో శాసన సభలు మంత్రి మండలుల నిర్మాణానికి వీలును కల్పించే బిల్లును నేడు లోకసభలో కేంద్ర హోం మంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి ప్రతిపాదించారు.

ఢిల్లీ కేంద్ర ప్రాంతమైనా ఇచ్చట శాసనసభ మరియు మంత్రి మండలి నిర్మాణానికి ఈ బిల్లు ద్వారా అవకాశం కల్పించబడటంలేదు.

ఈ కేంద్రపరిపాలిత ప్రాంతాలలో ప్రత్యక్ష ఎన్నికల ద్వారా శాసన సభలు ఏర్పరచబడుతవి. హిమాచల్ ప్రదేశ్ శాసన సభలో 40 మంది సభ్యులు మిగతా కేంద్ర ప్రాంతాల శాసన సభల్లో ముప్పదిమంది చొప్పున సభ్యులు ఉంటారు- ఈ శాసనసభలకు ఇద్దరికన్నా ఎక్కువమందిని నామినేట్ చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది- హిమాచల్ ప్రదేశ్, పాండిచేరి అసెంబ్లీలలో మెజార్టీ మంత్రులు కలిగిన మంత్రి మండళ్ళు ఏర్పడుతవి. మిగతా కేంద్ర ప్రాంతాల శాసన సభల్లో ముప్పదిమంది చొప్పున సభ్యులు ఉంటారు- ఈ శాసనసభలకు ఇద్దరికన్నా ఎక్కువమందిని నామినేట్ చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది- హిమాచల్ ప్రదేశ్, పాండిచేరి అసెంబ్లీలలో మెజార్టీ మంత్రులు కలిగిన మంత్రి మండళ్ళు ఏర్పడుతవి. మిగతా కేంద్ర ప్రాంతాలలో శాసన సభలు ప్రత్యేకించబడుతాయి.

ఉప ఎన్నికల సందర్భంగా ప్రభుత్వంపై విమర్శలు

అత్యవసరపరిస్థితి దృష్ట్యా వీలున్నదా? అని ప్రతిపక్షాల ప్రశ్న

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

ప్రస్తుత అత్యవసర పరిస్థితి వలెను మిత్రరాజ్యాలు పంపిన విమాన నిపుణుల బృందము మనదేశానికివచ్చి మూడు వారాలయినది. అది మన అవసరాల మది పుచేసి ఇచ్చే సలహాలు ప్రభుత్వం పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకోబడుతవి.

భారత విమానదళాన్ని బలపరచడానికి చేస్తున్నకృషి ఏమిటని మాథుర్ ప్రశ్నించగా ప్రధాని విమానాలను మనంసంపాదించి మన పైలట్లకు ఆధునిక విమానాల నడుపడంలో శిక్షణ ఇవ్వాలని అన్నారు.

చైనియను అకస్మాత్తుగా మనపై దాడిచేసినపో అట్టి దానిని తట్టుకోవడానికి మనకు ఇప్పుడున్న విమానబలం చాలునా? అని హెచ్. వి. కామత్ (పి.ఎస్.పి.) ప్రశ్నించగా ఇట్టి విషయాల వివరంగా చర్చించడం సరికాదన్నారు. ప్రధాని నెహ్రూ మన సుశిక్షణ అవసరాలకు మరియు దీర్ఘకాల ప్రాతిపదికపై గూడా ఏర్పాట్లు చేసుకోవాలని సైనిక వ్యవస్థను విమాన బలాన్ని అభివృద్ధిపరచుకోవాలని సమాధాన మిచ్చారు ప్రధాని.

దృష్ట్యా మార్చి ఏప్రిల్ నెలలలో జరుగబోయే ఉప ఎన్నికలలో ప్రభుత్వ విధానాల విమర్శించే హక్కు ప్రతిపక్షాలకు ఉన్నదా? అన్న ప్రశ్నకు నేడురాజ్యసభలో కొందరు సభ్యులు లేవదీశారు. ఎలక్షన్ కమిషన్ త్వరలో అరు పార్లమెంటరీ స్థానాలకు 28 అసెంబ్లీస్థానాలకు ఉప ఎన్నికల జరుపనున్నది.

ప్రస్తుత అశాంతక పరిస్థితి దృష్ట్యా రాజకీయపార్టీలు తమ ఎన్నికల ప్రచారాన్ని చేసుకోవడానికి అనుమతించబడుతాయా? అట్టి ప్రాథమిక హక్కు ఉన్నదాలేదా అని ఎ-కె-మజీద్ ప్రశ్నించారు ప్రధాని నెహ్రూను ప్రతిపక్షాలు విమర్శించినట్లే భారత రక్షణ నిబంధనల క్రింద శిక్షార్హమా? అని ఎ-బి-వాజ్‌పాయ్ (జనసంఘం) ప్రశ్నించారు. ప్రభుత్వం లేక ప్రధానిని విమర్శించడం భారత రక్షణ నిబంధనల క్రింద శిక్షార్హమైన నేరమా? అని స్పష్టీకరణగా ఎన్నికలు జరుగవలసినవి.

న్యాయశాఖ ఉపమంత్రి మిశ్రా సమాధానమిస్తూ ఈప్రశ్నలు న్యాయ సంబంధమైనవి ప్రాథమికస్వాతంత్ర్యాలు ఎన్నికల ప్రచారం చేసుకునే స్వేచ్ఛలో భేదం ఉన్నదని భారత రక్షణ నిబంధనల క్రింద ప్రభుత్వాన్ని విమర్శించవచ్చునో లేదో అనే అంశపు నిబంధనలు వివరిస్తూనే ఉన్నాయని తెలిపారు.

జనవరి మాసంలో 1593 మహూచి మరణాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

మహూచి నివారణ కార్యక్రమాల అమలుజరిపిన పంజాబ్, గుజరాత్ లాంటి రాష్ట్రాలలో ఈ వ్యాధివల్ల చనిపోయిన వారంతా స్త్రీలేనని కేంద్రఆరోగ్యమంత్రిశ్రీ రాజ్‌కుమారి అమృత్ కౌర్ తెలిపింది.

దేశపు పెక్కుభాగాలలో ఈ వ్యాధి మహూచి తీవ్రంగా ప్రబలడమైనేమ లోకసభలో పలువురు ప్రశ్నలు వేశారు- ఈ సంవత్సరం జనవరి నెలలో మన దేశంలోని వివిధభాగాలలో మహూచి వల్ల 1593మంది మరణించారు.

అస్పత్రి వెయిటింగ్ రూంలో 3 నెలల అడశిశువు మాయం

అనుమానితురాలికొరకు బొంబాయి సి.ఐ.డీ గాలింపు

బొంబాయి, ఫిబ్రవరి 21

నిన్న సదయంయిర్కడ ఒకఆస్పత్రి వెయిటింగ్ రూంలో నిన్న 3 నెలల ఆడశిశువు దాచిపెట్టి దన్నఆరోపణపైఅండమైన ఒక ముస్లిం కన్యకొరకు బొంబాయి సి.ఐ.డీ.లు గాలిస్తున్నారు- తులిడ్డను 8 యేండ్ల బాలికకు పన్నగురించి తల్లిగోసుమను పరీక్షించే గదిలోకి వెళ్ళనట్లు సి-ఐ-డి పోలీసు శాఖకు ఫిర్యాదు చేయబడినది.

అనుమానితురాలు పెద్దబాలికవద్దకు వెళ్ళేటప్పుడు పసిబిడ్డను ఇమ్మని పలహారవెన్నట్లు తెలుస్తున్నదింపాలు తీసుకురావడానికి హోటల్‌కు వెళ్ళిన బాలిక తిరిగివచ్చినప్పుడు వెయిటింగ్ రూంలో పసిబిడ్డ అనుమానితురాలు అదృశ్యమైనట్లు భావించబడుతున్నది.

లాంటి రాష్ట్రాలలో ఈ వ్యాధివల్ల చనిపోయిన వారంతా స్త్రీలేనని కేంద్రఆరోగ్యమంత్రిశ్రీ రాజ్‌కుమారి అమృత్ కౌర్ తెలిపింది.

రావలెను

మంచి శరీర దారుఢ్యము కలిగి 35 సం॥ వయస్సు లో పల గుణ వ్యక్తులనుండి చౌకీదారు పదవి కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. మిలిటరీ ఉద్యోగులు నుండి రిటైర్డులయి భాషాజ్ఞానము కలిగిన వ్యక్తులకు ప్రాముఖ్యత ఇవ్వబడును జీతము రు. 70/- త్వరపడి దరఖాస్తులను పంపుడి

Box No 8[illegible]
C/o గోలకొండ పత్రి[illegible]

సెంట్రల్ రైల్వే
నోటీసు
హైదరాబాద్ గూడ్స్‌షెడ్డులో గల ఎవరుక్లెయిమ్‌చేయబడిన సామాను 17 ఫిబ్రవరి 1963 నాడు భారత రిపబ్లిక్ అధ్యక్షునిపక్షాన బహిరంగ వేలము చేయబడినది. అట్టి వేలములో ఇంకా మిగిలిఉన్న సరుకులు 27 ఫిబ్రవరి 1963 బుధవారం ఉదయం పది గంటలకు వేలం చేయబడుతవి. రైల్వే వారు ఈ సరుకుల సమయగు వర్ణన వాణ్యత సంఖ్యనుగూర్చి బాధ్యత వహించరు. వారాజుకుద్దేశించిన ఏ సామాగ్రినైనా వేలంలో పెట్టకుండా ఉపసంహరించుకు వేసే హక్కు వారికి కలదు. వారాజుకు రెండు రోజుల ముందుగా ఆఫీసు పని చేయు గంటలలో వచ్చి హైదరాబాద్ గూడ్సు ఆఫీసులో అమ్ముశానికి ఉంచబడు వస్తువుల తనిఖీ చేసుకోవచ్చును.

విజయ చిహ్నాలు ధరించండి!
మోటారు బండ్లకు, కార్లకు "V" చిహ్నాలు రవాణా అధికారులవద్ద లభిస్తాయి.
కార్లకు:- రూ. 10-00 మాత్రమే
బస్సులు, రూ. 25-00 మాత్రమే
మీ కార్డ్లకోసరం రవాణా కమీషనర్‌ను కానీ, ఇతర అధికారులను కానీ కలవండి.
మీ విజయ కాంక్షను
మీ కార్లద్వారా ప్రదర్శించండి
వ. పా. సం.

దాంబెమార్కులు & కైర్స్ మార్ట్

వ్యాపారస్తులు కంటాక్టర్లు

ఈ క్రింది వాటిలో స్టాక్సుల గూడ

* మార్కులు (తెలుపు అండ్ రంగులు)
* పాలాడ్ రాళ్లు (కలరైసవి మరియు మనుపైసవి)
* మొసైక్ అండ్ గ్లేజ్డ్ టైల్, రంగుల కన్నులు

5-2-297 నిజాంపాలెరోడ్, హైదరాబాద్.

Saba.

14 వ సంయుక్త వారం

ప్రభాత్ లో

నేడు 4 ఆటలు:

2-00, 6-00, 9-30

రాత్రి 1-30 గం॥

జయంతి పిక్చర్స్ వారి

శ్రీ కృష్ణార్జున యుద్ధము

(తెలుగు)

ప్రభాత్- హైదరాబాద్

నేడు 4 ఆటలు: 2-00, 6-00, 9-30, రాత్రి 1-30 గం॥

ప్యారడైజ్- సికింద్రాబాద్

నేడు 4 ఆటలు: 2-30, 6-30, 9-45, రాత్రి 1-30 గం॥

—విజయ విడుదల

15వ వారం!

మహాబూబ్ ప్రొడక్షన్స్ ప్రయివేట్ లిమిటెడ్ సమర్పించు:

సన్ ఆఫ్ ఇండియా

టెక్నికలర్ ప్రింటు-

గేబార్ అండ్ స్కాప్ చిత్రం

ప్యాలెస్-హైదరాబాద్

ఆటలు: 2-15, 7-30, 10-30.

కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్.

మహాశివరాత్రి కొరకు

రాత్రి 1.00 గం॥

ప్రత్యేక ఆట.

శరణి వారి:

విప్ర నారాయణ

డా॥ బాగేశ్వరరావు, భానుమతి, రేలంగి.

దీపక్ మహల్

హైదరాబాద్.

[illegible] చూడండి

[illegible] తేక ఆకర్షణ

ప్రత్యేక ఆట

[illegible]:

[illegible] రి

(హిందీ)

[illegible], త్రిలోకపూర్, [illegible] సాల్.

[illegible] టాకీస్

[illegible] పల్లి

[illegible] లో అద్వాన్సు

[illegible] ంగ్.

శుక్రవారం సంమాసు బ॥ త్రిదోదశి వ 12-21 శ్రవణం రా 1-53 ఉ శేష 8.2 వరకు తెవ 5-15 మంచి (శాలివాహన శకము: 9-12-1884) మహాశివరాత్రి)

22-2-1938 శుక్రవారము

శుక్రవారం సం॥ మాఘ బ॥ చతుర్దశి ఉ 10-4 ధనిష్ఠ రా 11 43 ఉ శేష 8 44 వరకు తెవ 8.21 నుంచి (శాలివాహన శకము 4-12-1884) 18-2-1938 శనివారము

"ఏమిట లోకం బావృత,
మేమిటఁ దా వెలుఁగ
కుండు నేమిట మిత్త్రి
స్తోమంబు నిడు చుఁ
డ నుఁ గా దేమిట
మోహం బు మాకు
నెఱిఁగింపు దయన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన నెం. 35280

22 ఫిబ్రవరి 1963

శుక్రవారము

1963-64 రాష్ట్ర బడ్జెటు

—(o)—

ప్రతి సంవత్సరం ఫిబ్రవరి మార్చి, నెలలు హడావిడి నెలలు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్ ల ప్రతిపాదించడంలో నిమగ్నమై ఉంటాయి. పార్లమెంటులోను, శాసనసభల్లోను బడ్జెట్ పద్దులపై చర్చలు, ప్రతిపక్షాల విమర్శలు ప్రభుత్వ పక్షం వారి సమాధానాలు వినేవారికి, పత్రికల్లో చదివేవారికి ఆకర్షకంగా కాన్పిస్తుండటం పరిపాటి. ప్రజలు, వ్యాపారస్తులుఇతరవర్గాల వారు ప్రతియేడు క్రొత్తగావడేపన్ను లేమిటో పెరుగుతున్న వ్యయాన్ని పూడ్చడానికి ప్రభుత్వం ఏయే పన్నుల ప్రతిపాదనలు ప్రవేశపెట్టుచున్నదోనని ఆదుర్దాగా గమనిస్తూ ఉంటారు.

రానున్న సంవత్సరానికై ఆర్థిక మంత్రి ప్రతిపాదించిన రాష్ట్రప్రభుత్వబడ్జెటులో రు.10 లక్షల మేరకు నామమాత్రపు మిగులు చూపబడినా బాదాపురు. 4 కోట్లమేరకు అదనపు పన్నులవేసే అవకాశం ఉన్నదని స్పష్టమవుతున్నది. ప్రభుత్వం ఈ తడవ పట్టణాలలోని వ్యవసాయేతర భూములపై పన్ను వేయడానికి, నీటి సౌకర్యాలపునర్ వ్యవస్థీకరించడానికి, అమ్మకం పన్ను వ్యవస్థను పటిష్ఠంచేసి ఖచ్చితంగా వసూలు చేయడం, మోటార్ వాహనాల పన్నును హెచ్చించడంలాంటి చర్యల ద్వారా ఆదాయ పరిస్థితిని అభివృద్ధిపరచడానికిసమకట్టుకున్నది.

ప్రభుత్వపు క్రొత్త పన్నుల ప్రతిపాదనలు సాధారణంగా విమర్శలకు గురి అవుతుండటం సహజం. అదనపుపన్నులనగానే చెల్లించడానికి ప్రజలలో అసంతృప్తి ఏర్పడటంతోపాటు జీవన వ్యయప్రమాణం పెరగడానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఐతే, ప్రస్తుతం దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితిమూలముగా కేంద్ర ప్రభుత్వంనుండి లభించే గ్రాంట్లు తగ్గినందున ఆ లోటును పూడ్చుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాల వెదకడం రాష్ట్రప్రభుత్వానికి తప్పని సరైనదని ప్రజలు గమనించాలి.

ఆర్థికమంత్రి వ్యవసాయోత్పత్తిని పెంచేపథకాలకు,విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ఈ బడ్జెట్ లో అధిక ప్రాముఖ్యం ఇవ్వబడినదని తెలిపారు. శ్రీ శైలం ధర్మల్ విద్యుచ్ఛక్తి పథకం, బలిమెల డాం స్కీములకు అవకాశం కల్పించబడినప్పుడు 1963-64 బడ్జెటులో పోచంపాడు ప్రాజెక్టుకుగూడా ఎందుకు అవకాశం కల్పించబడలేదో దురూహ్యం. ఈతడవ ప్రాథమికవిద్యకై కేటాయించబడిన మొత్తం గూడా స్వల్పమే.

ప్రభుత్వం వివిధ పొదుపు చర్యలద్వారా పరిపాలనా వ్యయాన్ని కొంతతగ్గించబూనుకోవడం ముదావహమైనవిషయం. భారీ భవనాల నిర్మాణాలు, కార్యాలయాల్లో స్టేషనరీల వాడకం,వినోదకార్యక్రమాలు, అధికారఉత్సవాలఖర్చులతగ్గింపువల్ల కోటి రూపాయల మేరకు పొదుపు చేయడానికి సంకల్పింపబడింది. బేగంపేటలో కోటిన్నర రూపాయల ఖర్చుతో నిర్మించదలచిన నూతన సచివాలయ భవనప్రతిపాదనను రద్దుచేయడం హర్షింపదగినది. ఈ ప్రతిపాదన ఇంతకుపూర్వం వాద ప్రతివాదములకు విమర్శలకు గురిఅయినది. క్రొత్త బడ్జెట్ లో ట్రావెలింగ్ అలవెన్సు మరియు కాంటన్ జెన్సీ ఖర్చుల కింద పదిశాతం కోతచూపడం గూడా సముచితంగానే ఉన్నది.

తమ ప్రసంగంలో ఆర్థిక మంత్రి రాష్ట్రఆర్థికపరిస్థితిని సమీక్షిస్తూ సంతృప్తికరంగాఉన్నదని అన్నారు. బహుళకుటుంబాయకంగా పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నా నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి, పారిశ్రామికాభివృద్ధికి జరుగవలసిఉన్న కృషి అధికమేనని చెప్పక తప్పదు.

దేశ రక్షణకృషిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్వం కన్నా నేడు అధిక మొత్తాల ఖర్చు చేయవలసి వస్తున్నమాట నిజం. అందువల్లనే ప్రణాళికా పథకాల సవరించవలసివస్తున్నది. సాంకేతిక విద్యాఅవకాశాలను పెంచడంద్వారాను, శిక్షణసౌకర్యాల హెచ్చించడంద్వారాను రక్షణకృషికి దోహదమివ్వాలి. ప్రజలుపన్నులరూపేణాఎక్కువ త్యాగాలుచేయడంవల్లనే యుద్ధం ప్రాతిపదికపైతీవ్రగతిన దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం సాధ్యమవుతుంది.

రాష్ట్రబడ్జెట్ పై వచ్చేసోమవారం నుండి జరుగబోయే చర్చలో సభ్యులు చేయనున్న ప్రసంగాలు, వెల్లడించే అభిప్రాయాలవల్ల వారు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల అవసరాలు అక్కడి ప్రజల అభిప్రాయాలు ద్యోతకమవుతాయి.

శాసనసభబడ్జెటు సమావేశాలలో ఎప్పుడైనా ఆర్థికమంత్రియే హీరో. వివిధ శాఖల పద్దులపై సభ్యులుచేసే విమర్శలు ఆర్థికమంత్రి బడ్జెటుచర్చపైఇచ్చే సమాధానం అన్నీ సాంప్రదాయంగా కొనసాగిపోతూ ఉంటాయి.

స్వపరిపాలనా దినోత్సవం

గిర్మాజీపేటలోని హైస్కూలులో నిర్వహణ

వరంగల్, ఫిబ్ర 21

గిర్మాజీపేటలోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ఈనెల 16న పాఠశాల విద్యార్థి సమితిచే "స్వపరిపాలనాదినోత్సవము" ఉదయము 10గంటలనుండి మధ్యాహ్నము 1 గంట వరకు దిగ్విజయముగా జరుపబడినది. ఈ సందర్భములో శ్రీ యం. వెంకటరామారావు జిల్లా విద్యాశాఖాధికారి, వరంగల్ మరియు శ్రీ వెంకటనారాయణ యాదవ ఉపన్యాసకులు హనుమకొండ బి.టి.ఎస్. గార్లు దర్శించి అనేక విధములుగా ప్రశంసించిరి.

కీ॥శే॥ పొట్టి శ్రీరాములు జయంత్యుత్సవాలు

భారీ యెత్తున రాష్ట్రంలో జరపాలని శ్రీ అల్లాడి వీరయ్య విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్ర 21

ఆంధ్రప్రదేశ్ అర్యవైశ్యమహాసభ కార్యదర్శి శ్రీ అల్లాడి వీరయ్య యిలా ప్రకటిస్తున్నారు:

వచ్చేనెల 16వతేది అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారి జన్మదినము అయివున్నది ఈ సందర్భమున రాష్ట్ర మంతటి వివిధ సంస్థలవారేగాక ప్రతి యింటను వారి జన్మదినోత్సవములను జరుపుకొని వారిస్మరణ చేసుకుండ చేయవలెను. శ్రీ పొట్టి శ్రీరాములుగారు మనరాష్ట్రమును సంపాదించుటకై తన ప్రాణములను బలిచేసినవిషయం అందరికీ తెలిసినదే. వారి త్యాగఫలితంగా ఖాపారాష్ట్రాలు వెలసినవి. అట్టిమహనీయుని త్యాగశీలాన్ని ఆదర్శాలనుగుర్తించి వచ్చేనెల 16 వ తేదిన రాష్ట్రములో నెలవుదినముగా పాటించాలని రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను. ముఖ్యముగా రాజధానియైన హైదరాబాదు, సికింద్రాబాదు, (జంటనగరాలలో మున్సిపల్ కార్పొరేషన్ వారు వారిశిలావిగ్రహములను నెలకొల్పుటకు పూనుకొనవలెను. రాష్ట్ర శాసన సభ్యులు, కౌన్సిల్ సభ్యులు రాబోవు అసెంబ్లీలో నెలవు దినము ప్రవేశపెట్టుటకై ఒక తీర్మానమును ప్రవేశ పెట్టుటకు పూనుకొనవలెను. మేముకూడా వారి స్మారకచిహ్నంగా ఒకసంస్థను ప్రారంభించుటకై ప్రయత్నము చేయుచున్నారము.

యోగ విద్యా ప్రదర్శనం

కాకినాడ ఫిబ్ర 21

ఈనెల17వతేది శ్రీనల్లగొండ రామచంద్రరావు కాకినాడ టౌనుహాలులో డాక్టరు పి.వియన్ రాజు అధ్యక్షతను 84 యోగాసనాలు సూర్యనమస్కారాలు 108 ఆంజనేయ నమస్కారాలు అన్ని రకాల ప్రాణాయామాలు ప్రదర్శించారు. వీరివయస్సు 68 సంవత్సరాలైనప్పటికీయువకులవలె చలాకీగా ప్రదర్శించి ప్రేక్షకులకు ఆనందోత్సవాలను కలుగజేశారు. (రు. 116-00) నూటపదహారు రూపాయలతో సత్కరించారు.

శ్రీ మాగంటి బాపినీడు ఆరోగ్య పరిస్థితి

మద్రాసు, ఫిబ్ర 21

ఆనవరిమాసంలో పక్షవాతం వచ్చి ప్రస్తుతము మద్రాసులోని స్వగృహములో చికిత్స పొందుతున్న శ్రీ మాగంటి బాపినీడుగారి ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు కొంతమేరకుగా ఉన్నట్లు తెలుస్తున్నది.

రెండునెలలతో మళ్ళీ ఆయన లేచి తిరగడం సాధ్యంకాగలదని తెలుస్తున్నది.

కేంద్ర మంత్రులు డా॥ వెజవాడ గోపాలరెడ్డి, శ్రీ కొత్తపరఘురామయ్య, కేరళగవర్నరు శ్రీ వి.వి. గిరి శ్రీమతి దుర్గాబాయి దేశ్ముఖ్, శ్రీ మొసలికంటి తిరుమలరావు, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు ప్రభృతులు బాపినీడుగారి యింటి వచ్చి క్షేమసమాచారాలు విచారించి వెళ్ళారు. రోజూ వందలాది మిత్రులు, బంధువులు వచ్చి చూచి వెళ్ళుచున్నారు.

నగరంలో హిందీ తరగతులు త్వరలో ప్రారంభం

హైదరాబాదు, ఫిబ్ర 21

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్రకార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణ శర్మగారిట్లు వ్రాయుచున్నారు.

కోఠి సమీపమున మార్వాడి హిందీ మహా విద్యాలయ భవనమందు హైదరాబాదు, దక్షిణ భారత హిందీ మహావిద్యాలయ సాయంకాల ఉన్నతతరగతులు 15ఫిబ్రవరి 1963 నుంచి ప్రారంభింపబడినవి. 1 మార్చి 1963వరకు విద్యార్థులు చేర్చుకొనబడెదరు. దక్షిణభారత హిందీప్రచార సభవారి ప్రాథమిక నుండి రాష్ట్రభాషా ప్రవీణ వరకు తరగతులకు విద్యాలయంలో శిక్షణ ఒసంగబడును. వివరములకు విద్యాలయ ప్రధానోపాధ్యాయులను కలుసుకొనవచ్చును.

బొంబాయి వంతెననిర్మాణానికి పా 20 లక్షల కంట్రాక్టు

న్యూఢిల్లీ, ఫిబ్ర 21

తానాజిల్లాలో బొంబాయి నగరమును కలిపేవంతెననమూనాను తయారుచేసి వంతెనను నిర్మించే పని పా 20,00,000 కంట్రాక్టుకు బొంబాయిలోని గామన్ ఇండియా లిమిటెడ్‌కు లభించినది.

కామన్ వెల్తు దేశాలలో ఇంజనీరింగ్ నిర్మాణాలలో ప్రత్యేక కృషి చేస్తున్న బిలిమ్ గామన్ గ్రూప్ సంస్థలలోఒకటి గామన్ ఇండియాలిమిటెడ్ వంతెన వెడల్పు 30.5 అడుగులు నిర్మాణానికి నాలుగు సంవత్సరాలు పడుతుంది. ఈవంతెన నిర్మాణం ఫలితముగా బొంబాయి నగరము నుంచి తానాజిల్లా పారిశ్రామిక ప్రాంతానికి మార్గం-దగ్గరలో ఏర్పడుతుంది.

వరంగల్ జిల్లాలో గ్రామదక్షిణా దళాల ఏరాటు సన్నాహాలు

(మా ప్రత్యేక విలేఖరి)

వరంగల్, ఫిబ్ర 21

గ్రామ రక్షణ దళాల్లో చేర్చుకొనుటకు గాను వరంగల్లుజిల్లాలో మరియు వివిధ బ్లాక్ పట్టణ మునిసిపాలిటీలలో రిజిస్ట్రేషన్ కార్యాలయములు తెరువబడినట్లు జిల్లా పౌర సంబంధాల శాఖ ద్వారా తెలుస్తున్నది. ఈ రిజిస్ట్రేషన్ కార్యాలయములు వరంగల్లులో ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజి అధికారులో మరియు అన్ని బ్లాకుల్లో ఉన్నవారి ఒక పరిశీలన చేయబడింది.

జూనియర్ కాలంటరీ కైఫియత్స్, కాలేజి విద్యార్థులకొరకు ఎన్.సి.సి; సివిల్ డిఫెన్సు అర్గనైజేషన్ అన్ని నిర్వాసితుల మరియు ప్రథమ చికిత్స, హోంగార్డు, వాలంటీర్ లేదా కార్పొరేషనులో శిక్షణకు ప్రజలు చాలా ఉత్సాహం కనబరుస్తున్నారు కావున ఈ పేర్లన్నీ మోదు కార్యాలయములు తెరువబడినవట. గతవారంలోల్లో దరిదాపు రెండు వందల మందికి పైగా తమ పేర్లను నమోదు చేయించినట్లు తెలియవచ్చింది ఇప్పుడిప్పుడే జాబులు జట్టులకు రైఫిల్ శిక్షణ ఇవ్వబడినట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి గత రోజు మావిలేఖరికి తెల్యజేసినారు.

జిల్లాలో రెండవపంటకు సౌకర్యాల వివరణ

వరంగల్లు జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారిగారు మా విలేఖరితో మాట్లాడుతూ ఈసంవత్సరం వ్యాసంగి (రెండవపంట) సేద్యమునకు రామప్ప లక్నావరం, పాఖాల్ మరియు ఘనపురం సిద్ధ తటాకముల క్రింద నున్న 18 వేల యెకరాల భూమికి నీరుఇవ్వబడిరదని అన్నారు. మొత్తముయీ తటాకముల క్రింద సుమారు 80 వేల యెకరాల భూమియున్నది. దానిలో కొంత మొదటి పంట మరికొంత రెండవపంటకు సేటాయించ బడింది

ఈ సంవత్సరం వరంగల్లు జిల్లాలో పరపంట(మొదటిపంట) అర్ధదాపాయి పంటలని ఒక ప్రముఖ వ్యవసాయదారు మా విలేఖరికి తెల్పినారు. గత సంవత్సరం ఈజిల్లాలో 91 శాతము పంటలు పండినవని తెల్పినారు. కొన్నిచోట్ల పంటలు కూడా ఈ సరవత్సరం కొంత మేరుగా యున్నవి రయితుకు యేమీ లాభసాటి కాలేదని తెల్పినారు. పరపంట తక్కువ కావటానికి కారణం వరిసాగుకు కొరకాలు తగలటం మరియు సకాలములో వర్షాలు కురియక పోవటమేనని తెల్పబడింది.

జన సంఘం వరంగల్ శాఖ తీర్మానం

భారతీయ జనసంఘం వరంగల్లుశాఖ ఒకసమావేశములోనికి ఇంగ్లీషుభాషను సహాయ ప్రభుత్వ భాషగా నిర్ణీత సమయం లేకుండా ఉంచాలనే బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టరాదని తీర్మానించ బడింది

బొగ్గుగనులలో ప్రమాదాల నివారణకు ఉపయోగపడే పరికరం

లండన్, ఫిబ్రవరి 21

బొగ్గుధూళి మంటవల్ల గనులలో జరిగే ప్రమాదాల నివారణకు ఉపయోగపడే న్యూక్లియానిక్ పరికరమును లండన్‌లో యిటీవల జరిగిన ఫిజికల్ సొసైటీ ప్రదర్శనలో చూపించారు-బొగ్గుధూళిపై ఒకపొరనున్నపుడు రాతిపొడివిపోసే ప్రమాదాన్ని నివారించవచ్చు. ధూళినిపైకిపీల్చి పరీక్షచేయు నవసరములేకుండా అక్కడే పరీక్ష చేయడానికి ఉపయోగ పడుతుంది ఈ పరికరము. ప్రమాదకర కలిగించే ధూళిని కనిపెడుతుంది- వెంటనే ప్రమాద నివారణ ఏర్పాట్లు చేసే వీలుంటుంది.

రెండు అధికార బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం

హైదరాబాదు, ఫిబ్ర 21

రాష్ట్రఅసెంబ్లీలో నిన్న రెండుఅధికార బిల్లులు ఆమోదించబడ్డాయి. అవిఆంధ్రప్రదేశ్ ఇజారాకౌలీధూములకు సంబంధించిన అక్రమ పట్టాల రద్దుకు చెందిన సవరణ బిల్లు, యిండియన్ ట్రైబల్ అల్రోవ్ చట్టమునకురాష్ట్ర ప్రభుత్వసవరణ)బిల్లు ఈబిల్లులపై వచ్చిన అనధికారసవరణలు తిరస్కరించబడ్డాయి.

శ్రీ టి. సాయిగిరిధారి (ప్రాంతీయసంఘ అధ్యక్షులు) 1962కు చెందిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకు (నిర్మాణం) బిల్లును అసెంబ్లీకి సమర్పించారు-

ఋషిపంచమీ ఉత్సవము

మహాశివరాత్రి సందర్భములో యీనెల 22వ తేదీ సాయంకాలము 5 గంటలనుండి యాఖుత్ పురాణ్ అర్య సమాజములో ఋషి పంచమీ ఉత్సవము- పరిపూర్ణానంద వర్మంతి జరుపబడును- శ్రీ పరిశిక నరేంద్రజీ, శ్రీ పండిత వీరభద్రరావు, శ్రీ పండిత వేంకటేశ్వరశాస్త్రి ఉపన్యసిస్తారు. రాత్రి 9 గంటలయిందే శ్రీ సోహన్ లాల్జీ మేకర్ లాతర్ ప్లయిట్లు ప్రదర్శించెదరు.

బొగ్గు గనుల కార్మికుల పిల్లల నిర్వహణ

పరిశీలనకై సంఘం యేర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్ర 21

కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన, ప్రణాళికా సంఖ్యాశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతన ఇండియా బెల 18 వ న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో, గనుల పరిశ్రమకు చెందిన కార్మికులకు హాస్టళ్ళను నిర్మించి, నిర్వహించటానికగాను కొత్త సంఘాన్ని రూపొందించటానికై ఒక సంఘాన్ని యేర్పాటు చేయాలని నిర్ణయించారు.

కేంద్ర గనులు, ఇంధనాల మంత్రిత్వశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా; కార్మిక, ఉపాధి కల్పన, ప్రణాళికాశాఖ ఉపమంత్రి శ్రీ వి. ఆర్. పట్టాభిరామన్; కార్మిక, ప్రణాళికాశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. కె. మాలవ్యా, బొగ్గు గనుల పరిశ్రమలోని యజమానుల ప్రధాన సంఘాలు కార్మికసంఘాలు మొదలైనవారు ఆ సమావేశానికి హాజరైనారు.

బొగ్గు గనుల సంక్షేమ నిధి సంస్థ చేత హాస్టళ్ళు యేర్పాటు చేయబడి, నిర్వహించబడాలని ఈ సమావేశం సిఫారసు చేసింది.

సాంకేతిక సంఘం

గనులలో పనిచేసేవారికి రక్షణకై తగిన సాధనాల జతల ప్రమాణాలకు నిర్ణయించటానికి ఈ సమావేశం ఒక సాంకేతిక సంఘాన్ని గూడా యేర్పాటు చేసింది. బొగ్గు గనులలో పనిచేసే ప్రతివారు గనిలోకి ప్రవేశించేముందు తప్పక బూట్లను ధరించాలనీ, యిందుకుగాను తగిన నిబంధనలను యేర్పాటు చేయాలనీ శ్రీ నందా ఉద్ఘాటించారు.

బడ్జెట్ ప్రసంగంపై అసెంబ్లీలో ప్రతిపక్షాల వ్యాఖ్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి 21

ఆర్థిక మంత్రి తమ బడ్జెట్ ప్రసంగంలో రాష్ట్రంలోని కమ్యూనిస్టుపరిపాలనలను యెప్పుడు విడుదలచేసేది తెలపవలసిందని శాసనసభ ప్రతిపక్ష నాయకులు వాయుకులు శ్రీమతి ఆయట్ల కమలాదేవి విచారాన్ని వెల్లడించారు. బడ్జెట్‌పై కంటోల్ ఉత్పత్తులు విధించుటవల్ల నిరుద్యోగులైన సన్నకారు రైతుల పరిస్థితులను గురించి ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించలేదని శ్రీ వందేమాతరం రామచంద్రరావు అన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పరిస్థితి సంతృప్తికరంగా వున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి చెప్పి దాని వివరాలను తెలపలేదన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఆదాయం పడిపోయినందుకు రాష్ట్రప్రభుత్వానికి మంజూరుచేసే ఋణాలను తగ్గించినందుకు విచారాన్ని వెల్లడించారాయన. బడ్జెట్ లో విద్యాశాఖకు కేటాయించే మొత్తాలలో యీసారి రూ. 20 లక్షలు తగ్గించినందువల్ల పేద ఉపాధ్యాయులకు ఆర్థికంగా దెబ్బతగిలినట్లేనన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

